**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.30.08.2018.**

**<u>కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో నమోదైన రోడ్డు ప్రమాదం కేసుల్లో</u>**

**<u>ఇద్దరు నిందితులకు జరిమానా</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.568/2018 సెక్షన్ 279 ఐ.పి.సి.** మరియు **క్రైం నెం.581/2018 సెక్షన్ 279 ఐ.పి.సి.** కేసులో నిందితులైన (1) విజయవాడ పెనమలూరు మండలానికి చెందిన షేక్ బషీర్ మరియు (2) గుంటూరు జిల్లా నాదెండ్ల మండలానికి చెందిన విజయవాడ కందిమళ్ళ హరిబాబు (51)లకు ది.30.08.2018న 3వ స్పెషల్ ఎం.ఎం. కోర్టులో నేరం రుజువైనందున ఇద్దరు నిందితులకు రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

రెండు వేరు వేరు కేసులకు సంబంధించి పైన పేర్కొన్న ఇద్దరు నిందితులు ది.13.8.18న కనకదుర్గ వారధి సమీపంలో మరియు ది.13.8.18న బెంజ్ సర్కిల్ ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ వద్ద మోటారు వాహనాలను అజాగ్రత్తగా, అతి వేగం మరియు నిర్లక్ష్యంగా నడుపుతూ ఇతరులను ఢీకొట్టి రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యారు. ఈ నేపథ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై బాధితులు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి, తదుపరి దర్యాప్తులో భాగంగా వీరిని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో నిందితులైన (1) విజయవాడ పెనమలూరు మండలానికి చెందిన షేక్ బషీర్ మరియు (2) గుంటూరు జిల్లా నాదెండ్ల మండలానికి చెందిన విజయవాడ కందిమళ్ళ హరిబాబు (51)లపై నేరం రుజువైనందున ది.30.08.2018న 3వ స్పెషల్ ఎం.ఎం. మెజిస్ట్రేట్ శ్రీ జయబాబు గారు ఇద్దరు నిందితులకు ఒకొక్కరికి రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---